PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

సోమవారం 05-01-2026 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 125 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083


## కొండగట్టు అంజన్న.. నా ప్రాణదాత



**స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు**

**అపలు అభివృద్ధ ఇపనులకు పవన్ కళ్యాణ్ శంకుస్థాపన**

కొండగట్టు అంజన్న దయ వల్లనే తాను ప్రాణాలతో బయటపడ్డానని, ఆయనంటే తనకు ఎన్నలేని భక్తి విశ్వాసాలని ఏపీ ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామిని శనివారం పవన్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పేజి 2లో ▶





# నీళ్లపై సభలో సిరియస్‌గా చర్చ

**లాబీల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేల పచార్లు**
**సభ్యుల తీరుపై మండిపడ్డ సిఎం రేవంత్**

తెలంగాణ శాసనసభ సమావేశాల సందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేల ప్రవర్తనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. శనివారం అసెంబ్లీలో 'నీళ్లు – నిజాలు'పై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ జరుగుతున్న సమయంలో పలువురు ఎమ్మెల్యేలు సభలో ఉండకుండా లాబీల్లో తిరగడంపై సీఎం రేవంత్ సీరియస్‌గా స్పందించారు. ప్రభుత్వం కీలక అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తున్న సమయంలో.. కొందరు ఎమ్మెల్యేలు సభకు గైర్హాజరు కావడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. ఇది ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించే అంశమనిపేర్కొన్నారు. ప్రజలు అసెంబ్లీ సమావేశాలను గమనిస్తున్న వేళ ఎమ్మెల్యేలు మరింత బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. 2లో

## కృష్ణానది ప్రాజెక్టులపై ప్రజలకు వాస్తవాలు తెలియాలి

సభలో చర్చకు రాకుండా తప్పించుకున్న బిఆర్ఎస్ సభకు వచ్చి సలహాలు ఇవ్వాల్సిన కెసిఆర్ ఎక్కడ పార్టీ కార్యాలయాల్లో కాదు..సభకు వచ్చి మాట్లాడాలి శాసనసభలో 'నీళ్లు-నిజాలు'పై జరిగిన చర్చలో సిఎం రేవంత్ 2లో

## ఛత్తీస్‌గడ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

**ఎదురు కాల్పుల్లో 12మంది నక్సల్స్ హతం**



2లో

## విజయ్, రాహుల్‌గాంధీ మిత్రులే:

**కాంగ్రెస్‌తో పొత్తుపై టీవీకే సంకేతాలు**



2లో

## 'పాలమూరు' మోటార్‌ను కేసీఆర్ ఆన్ చేసిన తెల్లారే.. ఆఫ్ చేశారు: ఉత్తమ్



2లో

పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై కేవలం 30 శాతం నిధులు మాత్రమే ఖర్చు పెట్టారని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.




# మూడో ప్రపంచ తెలుగు మహాసభలు ప్రారంభం



గుంటూరు: మూడో ప్రపంచ తెలుగు మహాసభలు గుంటూరులో ప్రారంభమయ్యాయి. అన్నమయ్య కీర్తనల సహస్ర గళార్చన నడుమ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ, విశ్వయోగి విశ్వంజీ, ఏపీ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్ర చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభమైంది.ప్రధాన వేదిక ముందు ఏర్పాటు చేసిన రామోజీరావు హస్తకళల ప్రాంగణంలో తెలుగు భాష ప్రాచీనత్వాన్ని ప్రస్ఫుటించేలా పురాతన సాహిత్యం, ప్రాచీన నాణేలు, తెలుగు సంప్రదాయ వంటకాలు సందడి చేయనున్నాయి. పేజి 2లో

## 'ప్రతిపక్షంలో ఒకలా.. అధికారంలో మరోలా'.. కాంగ్రెస్ 'పీపీటీ'లపై ప్రశాంత్‌రెడ్డి విమర్శలు



హైదరాబాద్: గతంలో సీఎం కేసీఆర్ అసెంబ్లీలో పీపీటీ ఇస్తే కాంగ్రెస్ నేతలు రాలేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత ప్రశాంత్‌రెడ్డి అన్నారు. పీపీటీ పార్లమెంట్ సంప్రదాయాలకు విరుద్ధమని కాంగ్రెస్ నేతలు అప్పుడు లేఖలు రాశారని గుర్తుచేశారు. ఆ లేఖలో ఉత్తమ్, భట్టి విక్రమార్క, పద్మావతి సంతకాలు చేశారని పేర్కొన్నారు. ఇప్పుడేమో మంత్రి ఉత్తమ్ పీపీటీ ప్రజెంటేషన్ ఇస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్షంలో ఒకలా.. అధికారంలోకి వచ్చాక మరోలా ప్రవర్తిస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్‌కు పీపీటీ అవకాశం ఇవ్వాలని కోరితే బీఏసీలో తిరస్కరించారన్నారు. మంత్రి ఉత్తమ్ పీపీటీ ఇస్తే.. తమకూ అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేజి 2లో

## ఎమ్మెల్యే కూనంనేని బేషరతుగా క్షమాపణలు చెప్పాలి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



2లో

## వైసీపీ హయాంలో డ్రగ్స్‌కి క్యాపిటల్‌గా ఏపీ

**దేశంలో ఎక్కడ డ్రగ్స్ దొరికినా మూలాలు ఇక్కడే**
**కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు**

వైసీపీ హయాంలో ఏపీ డ్రగ్స్‌కి క్యాపిటల్‌గా ఉండేదని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో గిరిజనులను బలిపశువులను చేశారని ధ్వజమెత్తారు. దేశంలో ఎక్కడ డ్రగ్స్ దొరికినా దాని మూలాలు ఏపీలో ఉండేవని విమర్శలు చేశారు. పేజి 2లో



## తెలుగు భాష వల్ల మనకు ఓ గుర్తింపు: జస్టిస్ పి.శ్రీనరసింహ

మనిషికి పుట్టుకతోనే మాతృబంధంతో పాటు భాషాబంధం కూడా ఏర్పడుతుందని, తెలుగు భాష మనందరినీ బంధువులుగా కలిపిందని ఆయన పేర్కొన్నారు. తెలుగు భాష వల్ల మనకు ప్రపంచవ్యాప్తంగా ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని గుర్తు చేశారు. అధికారిక వ్యవహారాల్లో తప్పనిసరిగా తెలుగును ఉపయోగించాలని ఆకాంక్షించారు. జిల్లా స్థాయి వరకు కోర్టు కార్యకలాపాలు తెలుగులో జరగాలని సూచించడం చాలా కీలకమైన ప్రతిపాదన. 2లో



## అనంతలో ఘోర రోడ్డు ప్రమాదం

**రెండు వాహనాలు ఢీకొన్న ఘటనలో ఇద్దరు మృతి**




అనంతపురం,జనవరి3 : అతివేగం ఇద్దరిని బలిగొంది. మడకశిర మండలంలోని అగ్రంపల్లి సమీపాన గురువారం అర్ధరాత్రి ఎన్‌హెచ్ 544 ఈ జాతీయ రహదారిపై వ్యాన్‌ను బొలెరో అతివేగంతో ఢీకొట్టడంతో డ్రైవర్లు మహమ్మద్ రఫిక్ (32),

## ఆటో డ్రైవర్లను అక్రమంగా అరెస్టు చేయడం సరికాదు: కేటీఆర్



హైదరాబాద్: హామీలను అమలు చేయాలన్న డిమాండ్‌తో అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన ఆటో డ్రైవర్ల ఐకాస నేతలు, వేలాది మంది ఆటో డ్రైవర్లను అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ (ఖు=) మండిపడ్డారు. శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్లను, ఆటో యూనియన్ల నేతలను కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేస్తోందని ఆరోపించారు. పేజి 2లో

# నీళ్లపై సభలో సిరయస్‌గా చర్చ

మొదటి పేజీ తరువాయి

సభలో లేని ఎమ్మెల్యేల తీరు.. పార్టీ క్రమశిక్షణకు విరుద్ధమని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, విధానాలపై చర్చ జరుగు తున్నప్పుడు ఎమ్మెల్యేలు తప్పనిసరిగా సభలో ఉండాలని, ప్రజలకు జవాబుదారీతనం చూపించాల్సిన అవసరం ఉందని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ విప్‌లకు ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. వెంటనే లాబీల్లో ఉన్న ఎమ్మెల్యేలందరినీ సభలోకి పిలిపించాలని, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విప్‌లను ఆదేశించారు. శాసనసభలో క్రమశిక్షణ, హాజరు తప్పనిసరని స్పష్టం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, అభివృద్ధి ప్రణాళికలు ప్రజల ముందుకు తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలపై ఉందని సీఎం గుర్తు చేశారు. అలాంటి సమయంలో సభకు దూరంగా ఎమ్మెల్యేలు ఉండటం సరైన పద్ధతి కాదని చెప్పుకొచ్చారు. ప్రతి ఎమ్మెల్యే పార్టీకి, ప్రభుత్వానికి జవాబుదారుడుగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు.

## కృష్ణానది ప్రాజెక్టులపై ప్రజలకు వాస్తవాలు తెలియాలి

మొదటి పేజీ తరువాయి



కృష్ణానది ప్రాజెక్టులపై ప్రజలకు వాస్తవాలు తెలియాల్సి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ హయాంలో తీరని అన్యాయం జరిగిందన్నారు. ఈ విషయంలో మాట్లాడాల్సిన బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, ఆ పార్టీ ఎమ్మెల్యేల సభకు గైర్హాజరు కావడం దారుణమని సిఎం అన్నారు. శాసనసభలో 'నీళ్లు-నిజాలు'పై జరిగిన స్వల్పకాలిక చర్చలో భాగంగా సీఎం మాట్లాడారు.ఉమ్మడి రాష్ట్రంలో, గత పదేళ్లలోనూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు అన్యాయం జరిగింది. ఎంతో అనుభవం ఉన్న మాజీ సీఎం సభకు వచ్చి సలహాలు, సూచనలు ఇస్తారనుకున్నా. కేసీఆర్.. నదీ జలాల గురించి మాట్లాడితే రాష్ట్రానికి ఉపయోగపడే సలహాలు చెప్తారనుకున్నా. సభల్లో మాట్లాడిన దానికంటే.. అసెంబ్లీలో మాట్లాడే మాటలకు విలువ ఉంటుంది. రెండేళ్లుగా ప్రతిపక్ష నాయకుడు సభకు రాకపోవటం విచారకరం. గతంలో భారత రాష్ట్ర సమితి నేతలు అవమానించినా.. కాంగ్రెస్ నేతలు సభకు

వచ్చి మాట్లాడేవారు. ప్రతిపక్ష నేతలు అసెంబ్లీలో మాట్లాడకుంటే .. అంతిమంగా ప్రజలకే అన్యాయం జరుగుతుంది. కృష్ణా జలాలపై చర్చను తెరపైకి తెచ్చిందే ప్రతిపక్ష నేత కేసీఆర్. పార్టీ కార్యాలయాల్లో మాట్లాడితే ప్రజల్లో గందరగోళం నెలకొంటుంది. అందుకే కేసీఆర్ మాట్లాడిన వెంటనే అసెంబ్లీలో చర్చ చేపట్టాం. కానీ, ఆయన మాత్రం సభకు రాలేదు. చట్టసభలంటే వారికి చిన్న చూపు' అని సీఎం అన్నారు. శాసనసభకు రాకుండా గులాబీ పార్టీ నేతలు తప్పించుకుతిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. బహిరంగ సభల్లో మాట్లాడటం కాదని.. సభకు రండి నిజాలు ఏంటో తేలుద్దామని సవాల్ విసిరారు. అసెంబ్లీలో కృష్ణా నది జలాలపై చర్చ పెట్టమని తాము అడగలేదని ప్రస్తావించారు. బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో ఆ పార్టీ అధినేత కేసీఆర్ అడిగారని చెప్పుకొచ్చారు. అందుకే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి కృష్ణా నదీ జలాలపై చర్చిస్తున్నామని స్పష్టం చేశారు.కేసీఆర్ సభకు ఎందుకు రాలేదో కారణమే లేదని అన్నారు. హరీశ్‌రావుకు మాట్లాడే అవకాశాన్ని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చారని.. అయినా తాము సభకు రామని వెళ్లిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలే అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని తమను కోరారని.. అయితే మీ బట్టలు ఊడదీస్తామని ఒకరు, తోలు తీస్తామని మరొకరు మాట్లాడారని.. ఇప్పుడేమో కుంటిసాకులు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. సభకు వచ్చి చర్చలో పాల్గొంటే ఎవరి బట్టలు ఎవరు ఊడదీయాలో ప్రజలే తేల్చేవారని అన్నారు. ప్రాజెక్టులపై నిలదీస్తామన్న కేసీఆర్ సభకు ఎందుకు రాలేదని ప్రశ్నల వర్షం కురిపించారు సీఎం రేవంత్‌రెడ్డి. సభకు వచ్చి కేసీఆర్ దగ్గర ఉన్న సమాచారం ప్రభుత్వానికి ఇస్తారనుకున్నామని.. కానీ అసెంబ్లీకి ఎందుకు రావట్లేదో కారణం చెప్పాలని నిలదీశారు. కేసీఆర్ సూచనలు ఇస్తే తీసుకుందామని తాము అనుకున్నామని తెలిపారు. కృష్ణానీటిపై ఒకరోజు, గోదావరి నీటిపై మరో రోజు చర్చ పెట్టాలని అనుకున్నామని చెప్పారు. రెండేళ్లుగా ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. సభకు వచ్చి కేసీఆర్ అనుభవాలు తమతో పంచుకోవాలని తాను పదేపదే ఆయన్ను కోరుతున్నామని అన్నారు. గతంలో మాజీ మంత్రి జానారెడ్డి, మల్లు భట్టి విక్రమార్క పోషించిన పాత్ర పోషించాలని తాము కోరామని తెలిపారు. జానారెడ్డి, భట్టిలను ఆనాడు అవమానించినా భరించి సభకు వచ్చి సలహాలు ఇచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు.

## ఆటో డ్రైవర్లను అక్రమంగా అరెస్టు చేయడం సరికాదు: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

వేలాది మంది ఆటో డ్రైవర్లను రాష్ట్రవ్యాప్తంగా అనేక పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడం దుర్మార్గమైన చర్యగా విమర్శించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ వైఖరిని ప్రశ్నిస్తే, నిర్బంధాలు, అరెస్టులతో గొంతు నొక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అరెస్టు చేసిన ఆటో యూనియన్ల నేతలు, ఆటో అన్నలను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీల అమలుపై స్పష్టమైన ప్రకటన ఇవాళ అసెంబ్లీలో ప్రభుత్వం చేయాలన్నారు. ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు కొనసాగకుండా ఉండాలంటే.. వారికి ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాల్సిందేనని కేటీఆర్ స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యే కూనంనేని బేషరతుగా క్షమాపణలు చెప్పాలి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన వ్యాఖ్యలు హేయమైనవని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. కూనంనేని బేషరతుగా క్షమాపణలు చెప్పాలని కిషన్‌రెడ్డి 'ఎక్స్' వేదికగా డిమాండ్ చేశారు. రాజకీయాల్లో హుందాతనం అవసరమన్న కేంద్రమంత్రి.. ప్రధానమంత్రిపై వ్యక్తిగత దూషణలు, అర్థంలేని ఆరోపణలు చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. శాసనసభ స్పీకర్ దీనిపై జోక్యం చేసుకుని మరెవరూ.. ఇలాంటి అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయకుండా, సభా మర్యాదలు పాటించేలా చొరవ తీసుకోవాలని కోరారు.

# 'పాలమూరు' మోటార్‌ను కేసీఆర్ ఆన్ చేసిన తెల్లారే.. ఆఫ్ చేశారు: ఉత్తమ్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై కేవలం 30 శాతం నిధులు మాత్రమే ఖర్చు పెట్టారని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శాసనసభలో సాగునీటి ప్రాజెక్టులపై జరిగిన చర్చలో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం 2015లో జీవో ఇచ్చి 2022లో డీపీఆర్ సమర్పించిందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు అనుమతుల కోసం పెట్టిన శ్రద్ధ పాలమూరు ప్రాజెక్టుపై పెట్టలేదని విమర్శించారు. పాలమూరు ప్రాజెక్టు వాటర్ సోర్సును మార్చడం వల్ల తీవ్ర నష్టం జరిగిందని పేర్కొన్నారు. "కాళేశ్వరంపై రూ.90వేల కోట్లు ఖర్చు చేసినవారు.. పాలమూరుకు రూ.27 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. పాలమూరు ప్రాజెక్టులో ఒక మోటార్ ఆన్ చేసి జాతికి అంకితం చేశామని ప్రకటించారు. కేసీఆర్ మోటార్ ఆన్ చేసిన తెల్లారే.. మళ్లీ ఆఫ్ చేశారు. కృష్ణా నది ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసింది. గత ప్రభుత్వం రూ. 40 వేల కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై అధిక మోజు చూపి.. పాలమూరును నిర్లక్ష్యం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి రోజుకు 3 టీఎంసీలు తరలించేలా అంచనాలు పెంచుకుంటూ పోయారు. పాలమూరులో మాత్రం 1.5 నుంచి ఒక టీఎంసీకి తగ్గించారు. జూరాల నుంచి అయితే రోజుకు 2.8 టీఎంసీలు తరలించే అవకాశం ఉండేది. 60 రోజుల్లో 121 టీఎంసీలు తీసుకునేవాళ్లం. వాటర్ సోర్స్‌ను జూరాల నుంచి శ్రీశైలానికి మార్చడం వల్ల 68 టీఎంసీల స్థాయికి పడిపోయింది. ఆయకట్టు కాల్వల ప్రస్తావన, భూసేకరణ లేకుండానే డీపీఆర్ రూపొందించారు. ప్రాణహిత - చేవెళ్లను తుమ్మిడిహట్టి నుంచి మార్చి గోదావరిలో అన్యాయం చేశారు. జూరాల నుంచి అయితే 22 పంపుల ఏర్పాటుతో ప్రాజెక్టు పూర్తయ్యేది. 414 మీటర్ల లోతు నుంచి నీరు తీసుకొనేవాళ్లం. శ్రీశైలానికి మార్చడం వల్ల పంపుల సంఖ్య 37కి పెరిగింది. దాదాపు 560 మీటర్ల లోతు నుంచి నీటిని ఎత్తిపోయాల్సిన పరిస్థితి వచ్చింది" అని ఉత్తమ్ వివరించారు.ఏపీ తరలిస్తుంటే చూస్తూ కూర్చున్నారు.."ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి అక్రమంగా నీరు తరలిస్తుంటే బీఆర్ఎస్ సర్కారు చూస్తూ కూర్చుంది. ఏపీ ప్రభుత్వం రోజుకు 13 టీఎంసీలు తరలించుకుపోయేలా ప్రాజెక్టును విస్తరించింది. జగన్ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతలు ప్రాజెక్టు నిర్మిస్తుంటే బీఆర్ఎస్ కనీసం అభ్యంతరం చెప్పలేదు. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాయలసీమ ఎత్తిపోతలపై కేంద్రానికి ఫిర్యాదు చేశాం. పనులు నిలిపివేయించాం. 2024-25 సీజన్‌లో కృష్ణా జలాల్లో ఎక్కువ నీటిని వాడుకున్నాం. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.1.80 లక్షల కోట్లు ఖర్చు పెట్టారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలకు అంగీకరించి కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశారు. కృష్ణా నదీ పరివాహకం ప్రకారం మనకు అధిక వాటా రావాల్సి ఉంది. మేం వచ్చాక 550 టీఎంసీలు కావాలని వాదించాం. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు కింద ఇంకా 39 వేల ఎకరాల భూ సేకరణ పెండింగ్‌లో ఉంది" అని ఉత్తమ్ తెలిపారు.

## అనంతలో ఘోర రోడ్డు ప్రమాదం

మొదటి పేజీ తరువాయి

రఘురామ్(19) దుర్మరణం చెందారు. రెండువాహనాలు నుజ్జయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మడకశిర పట్టణంలోని వడ్రపాళ్యం ప్రాంతానికి చెందిన రఘురామ్ బొలెరో వాహనంలో గుడిబండ సంత నుంచి హిందూపురానికి పశువులను తీసుకెళ్లాడు.
అక్కడ దించేసి తిరుగు ప్రయాణమయ్యాడు. కర్ణాటకలోని శివమొగ్గకు చెందిన మహమ్మద్ రఫిక్ వ్యాన్‌లో పెనుకొండ సమీపంలోని కియ పరిశ్రమకు సంబంధించిన సామగ్రిని పుణెకి తీసుకెళ్లాడు. అక్కడ దించేసి కియకి తిరిగి వస్తున్నాడు. అగ్రంపల్లి వద్ద జాతీయ రహదారిపై వ్యాన్‌ను బొలెరో వాహనం అతివేగంతో ఎదురుగా వెళ్లి ఢీకొంది. ఇరు వాహనాల డ్రైవర్లు అక్కడికక్కడే మృతిచెందారు. బొలెరో వాహనంలోని భువనేశ్వర్ ప్రమాదం నుంచి బయటపడ్డాడు. రఘురామ్ తండ్రి శివానంద్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. రఘురామ్‌కు వివాహం కాలేదు. మహమ్మద్ రఫిక్‌కు భార్య, కుమారుడు ఉన్నారు.

## వైసీపీ హయాంలో డ్రగ్స్‌కి క్యాపిటల్‌గా ఏపీ

మొదటి పేజీ తరువాయి

ఆ పరిస్థితి మారాలని ఈ మహమ్మారిపై యుద్ధం చేస్తున్నామని వ్యాఖ్యానించారు. ఇవాళ(శనివారం) శ్రీకాకుళం ఇచ్ఛాపురంలో అభ్యుదయ సైకిల్ యాత్ర ముగింపు సభ జరిగింది. ఈ సభకు హోంమంత్రి అనిత, రామ్మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడారు రామ్మోహన్ నాయుడు. ఏపీని ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంచడానికి చంద్రబాబు డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నారని చెప్పుకొచ్చారు. ఈ కృషిలో ఆంధప్రదేశ్ పోలీసుల పని తీరు వర్ణించలేనిదని కొనియాడారు. గతంలో పోలీసులను రాజకీయ వేధింపులకు వాడుకునే వారని విమర్శించారు. ఇప్పుడు తమ ప్రభుత్వంలో పోలీసులకు శిక్షించడం మాత్రమే కాదని.. శిక్షణ ఇవ్వడం కూడా తెలుసు అనేలా పనిచేస్తున్నారని ప్రశంసించారు. ఒకప్పుడు పంజాబ్ వ్యవసాయానికి ప్రసిద్ధిగా ఉండేదని ప్రస్తావించారు. ఇప్పుడు పంజాబ్‌లో అడుగడుగునా డ్రగ్స్ వాడకం పెరిగిపోయిందని విమర్శించారు. పంజాబ్ రాష్ట్రం పూర్తిగా నాశనం అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంజాబ్‌లా ఏపీ మారకూడదనే తాము కంకణం కట్టుకున్నామని చెప్పుకొచ్చారు రామ్మోహన్ నాయుడు. గతంలో నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రలో మన తల్లుల ఆవేదన చూశామని అన్నారు. తమకేం వద్దని.. రాష్ట్రంలో డ్రగ్స్ లేకుండా చేస్తే చాలని మన తల్లులు లోకేశ్‌ని కోరారని తెలిపారు. ప్రతీ ఇంట్లో డ్రగ్స్‌కి వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మన ఇంట్లోనే కాదని.. పక్క ఇంట్లో కూడా ఎవరైనా డ్రగ్స్ వాడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పిల్లలు ఒకరిని చూసి ఇంకొకరు నేర్చుకుంటారని అన్నారు. డ్రగ్స్ వాడకం కూడా అలాగే ఉంటుందని చెప్పుకొచ్చారు. సిగరెట్, డ్రగ్స్ వాడకం స్టైల్ కాదని.. నిజాయితీగా ఉండటం మాత్రమే అసలు సిసలైన్ స్టైల్ అని పేర్కొన్నారు.

## పులిచేరుకుంటా మైసమ్మ గుడి కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక

మేకార్తి దినపత్రిక, జనవరి 04 ముస్తాబాద్



ముస్తాబాద్ మండల పులిచేరుకుంటా మైసమ్మ గుడి కమిటీ అధ్యక్షులు గా తాళ్ల మల్లారెడ్డి , వైస్ చైర్మన్ గా శీల మల్లేశం రైటర్స్ గా బద్దిపడిగా నందు, క్యాషియర్ గా వేముల ఆంజనేయులు, కార్యవర్గసభ్యులు గా శీల ప్రశాంత్, మల్లారపు ప్రశాంత్ ఎన్నుకోవడం జరిగింది మా గెలుపుకు సహకరించిన కమిటీ సభ్యులకు, గుడి అభివృద్ధి కి సహకరిస్తానని కోరుకుంటు ధన్యవాదములు తెలియజేస్తున్నాం

# ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

మొదటి పేజీ తరువాయి

ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. శనివారం మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో 12 మంది మావోయిస్టులు తమ ప్రాణాలు కోల్పోయారని పోలీసులు వెల్లడించారు. మృతుల్లో కొంటా ఏరియా కమిటీ కార్యదర్శి మంగడు ఉన్నారు. ఘటనా స్థలం నుంచి ఏకే-47, ఇన్సాస్ రైఫిల్స్, ఇతర ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మృతి చెందారు. మావోయిస్టుల ఏరివేతలో భాగంగా కిష్టారం పోలీసు స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం సుక్మా జిల్లా రిజర్వ్ గార్డ్ సెర్చ్ ఆపరేషన్‌ను ప్రారంభించింది. ఈ క్రమంలో పామ్లూరు గ్రామం సమీపంలో ఇరువర్గాల మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఘటనలో మొత్తం 12 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోగా.. మంగడు మినహా మిగతా వారి వివరాలు వెల్లడికావాల్సి ఉంది. మరోవైపు.. బీజాపుర్ జిల్లాలో జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు చనిపోయారు. ఈ ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు. కాగా.. గత ఏడాది జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 285 మందికిపైగా మావోయిస్టులు మృతి చెందారు ఛత్తీస్‌గఢ్‌లో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది నక్సల్స్ మృతి చెందినట్టు తెలుస్తోంది. సుక్మా జిల్లాలో తెల్లవారుజామున ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఆ ప్రాంతంలో భద్రతా దళాలు భారీ స్థాయిలో ఆయుధాలను కూడా స్వాధీనం చేసుకున్నాయి. నక్సలైట్ల సంచారం ఉన్నట్టు సమాచారం అందడటంతో జిల్లాకు చెందిన రిజర్వ్ గార్డ్ పోలీసుల బృందం ఈ తెల్లవారుజామున రంగంలోకి దిగింది. ఈ క్రమంలోనే నక్సల్స్, పోలీసుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. జాతీయ మీడియా కథనాల ప్రకారం, ప్రస్తుతం ఆ ప్రాంతంలో కాల్పులు కొనసాగుతున్నాయి

## విజయ్, రాహుల్‌గాంధీ మిత్రులే:

మొదటి పేజీ తరువాయి

రానున్న శాసనసభ ఎన్నిక (ఖుఎఅశ్రీ చీఘఎబ ఖంంవఎశ్రీఎ వశ్రీవష్ఱశీం)ల్లో టీవీకే-కాంగ్రెస్ కూటమి ఏర్పాటుకు కసరత్తులు జరుగుతున్నాయని, ఇందుకోసం కాంగ్రెస్ అగ్రనేతలతో టీవీకే అధ్యక్షుడు విజయ్ చర్చిస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. ఈ పార్టీతో పొత్తు పెట్టుకోవడానికి అన్నాడీఎంకే, భాజపా వంటి అగ్రపార్టీలు సైతం బహిరంగంగానే పిలుపునిస్తున్నప్పటికీ కాంగ్రెస్‌తో కూటమి ఏర్పాటుకే విజయ్ (ఎఅయిఖఎ) మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో టీవీకే జాతీయ ప్రతినిధి ఫెలిక్స్ గెరాల్డ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌తో పొత్తుకు సంకేతాలు ఇచ్చారు. లౌకికవాదం, మతతత్వానికి వ్యతిరేకంగా చేసే పోరాటంలో టీవీకే, కాంగ్రెస్ పార్టీ విధానాలు ఒకే విధంగా ఉంటాయని ఆయన అన్నారు. ఆ కోణంలో చూస్తే తాము సహజ భాగస్వాములమని.. విజయ్, రాహుల్ గాంధీ కూడా మంచి మిత్రులని పేర్కొన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్, టీవీకే పొత్తుకు చాలా అవకాశాలు ఉన్నప్పటికీ.. ఇరువర్గాలు కొన్ని విషయాలపై చర్చించాల్సిన అవసరం ఉందని ఫెలిక్స్ అన్నారు. ఈ ప్రతిష్టంభనకు తమిళనాడు కాంగ్రెస్ యూనిట్ కారణమని పేర్కొన్నారు. ఇక్కడి నేతలు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం టీవీకేతో జట్టు కట్టడానికి వెనుకడుగు వేస్తున్నారని అన్నారు. ఇరుపార్టీలు పొత్తును ఏర్పాటు చేసుకోవడం వల్ల మైనారిటీ, భాజపా వ్యతిరేక ఓట్లు చీలిపోకుండా కాపాడుకోవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. అయితే పొత్తుపై అధికారిక ప్రకటన ఎప్పుడు ఉంటుందనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు.

## మూడో ప్రపంచ తెలుగు మహాసభలు ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

సాయంత్రం ఏర్పాటు చేసిన ఆంధ్ర శ్రీపూర్ణకుంభ పురస్కారాల సభకు ముఖ్య అతిథిగా ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు హాజరు కానున్నారు. ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సి.హెచ్.మానవేంద్రనాథ్‌రాయ్, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, విశ్వహిందీ పరిషత్తు సభ్యులు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పాల్గొననున్నారు.తెలుగు మాకు మమకార భాషఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ మహాసభలకు అధ్యక్షత వహించి మాట్లాడారు. "తెలుగు భాష ప్రభుత్వానికి అధికార భాష, మాకు మాత్రం మమకార భాష. ఆంధ్ర సారస్వత పరిషత్తు తరఫున మూడోసారి ప్రపంచ మహాసభలు నిర్వహిస్తున్నాం. రెండు వేల సంవత్సరాల చరిత్ర ఉన్న ప్రాచీన భాష తెలుగు. నన్నయ్య, తిక్కన, ఎర్రన వంటి వారు తెలుగు భాషకు పట్టం కట్టారు. ఎన్టీఆర్, రామోజీరావు తెలుగుకు గుర్తింపు తెచ్చిన వారిలో ప్రముఖులు" అని కొనియాడారు

## తెలుగు భాష వల్ల మనకు ఓ గుర్తింపు: జస్టిస్ పి.శ్రీనరసింహ

మొదటి పేజీ తరువాయి

మూడో ప్రపంచ తెలుగు మహాసభలు గుంటూరులో అట్టహాసంగా కొనసాగుతున్నాయి. మహాసభల ప్రారంభోత్సవ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ పాల్గొని ప్రసంగించారు. "ఇంత పెద్ద తెలుగు సభ జరుగుతుందని నేను కలలో కూడా ఊహించలేదు. మనిషికి పుట్టుకతోనే మాతృబంధం, భాషాబంధం ఏర్పడతాయి. భాష కేవలం భావవ్యక్తీకరణకు మాత్రమే కాదు. ఒక ప్రపంచాన్ని సృష్టించేంత బలం భాషలో ఉంది. మనందరం భాష వల్ల బంధువులం. తెలుగు భాష వల్ల మనకు ఓ గుర్తింపు ఉంది. అధికార వ్యవహారాల్లో తప్పనిసరిగా తెలుగు ఉండాలి. జిల్లాస్థాయి వరకు కోర్టు కార్యకలాపాలు తెలుగులో జరగాలి. " అని ఆకాంక్షించారు.

ప్రముఖులంతా మాతృభాషలోనే చదివారు: లక్ష్మీనారాయణ

"ఐదో తరగతి వరకు మాతృభాషలోనే చదవాలని జాతీయ విద్యా విధానం చెబుతోంది. నాకు తెలుగు బాగా వచ్చు కాబట్టే ఐదు భాషాలు నేర్చుకున్నా. ప్రపంచంలో వివిధ రంగాల ప్రముఖులు వారి మాతృభాషలో చదువుకున్నారు. ఇంగ్లీష్ వల్లే ఉద్యోగాలు రావు. విషయ పరిజ్ఞానం ఉంటే వస్తాయి. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ఈ విషయంపై దృష్టి పెట్టాలి" అని పూర్వ జేడీ లక్ష్మీనారాయణ తెలిపారు.

## కొండగట్టు అంజన్న ..నా ప్రాణదాత

మొదటి పేజీ తరువాయి

రూ.35.19 కోట్ల తితిదే నిధులతో భక్తుల వసతి కోసం 96 గదుల ధర్మశాల, దీక్ష విరమణ మండప నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. అనంతరం మాట్లాడారు. అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నామంటే దేవుడి దయ ఉండాలి. కొండగట్టు నాకు పునర్జన్మనిచ్చింది. గతంలో జరిగిన విద్యుత్ ప్రమాదం నుంచి నేను ఎలా బయటపడ్డానో ఇప్పటికీ ఆశ్చర్యం కలిగిస్తోంది. కొండగట్టు అంజన్నే నన్ను కాపాడారు. దీక్ష విరమణకు మండపం, సత్రం కావాలని గతంలో నన్ను కోరారు. తితిదే సభ్యులు, తెలంగాణ నాయకులు అందరి సమష్టి కృషితోనే ఇది సాధ్యమైంది' అని అన్నారు. కార్యక్రమంలో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఇండియా ఛాలెంజ్.

మేకార్తి దినపత్రిక జనవరి 4 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.




మంచిర్యాల జిల్లా మందమర్రి లో గల దేశంలోనే రెండవ పవిత్ర కామాక్ష అమ్మ వారి దేవాలయం లో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా ఎర్ర రజిత, బోరిగ ముకేశ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటిన కామాక్ష అమ్మ వారి దేవాలయ చైర్మన్ సతీష్ భవాని,రాజా భవాని రాజ మాట్లాడుతూ అస్సంలోని కామాక్ష అమ్మవారి దేవాలయం తరువాత రెండవ దేవాలయం అవ్వడం చాలా అదృష్టం అన్నారు. ప్రతీ దేవాలయం లో మొక్కలు నాటడం గొప్ప విషయం అన్నారు. ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలని, మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షంచే బాధ్యత చేపట్టాలని అన్నారు. ఇంతటి గొప్ప కార్యక్రమం ప్రారంభించి కోట్లాది మొక్కలు నాటి ప్రకృతి కి సేవ చేస్తున్న ప్రకృతి ప్రేమికులు మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ కి కామాక్ష అమ్మవారి ఆశీస్సులు ఎప్పుడు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రాష్ట్ర కోర్డినేటర్ గర్రెపల్లి సతీష్, దేవాలయ పండితులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ నాగేందర్ యాదవ్‌లచే శ్రీరామ్ నగర్ సి బ్లాక్ కార్యాలయం ప్రారంభం..

మేకార్తి దినపత్రిక జనవరి 4

శేరిలింగంపల్లి డివిజన్ లోగల శ్రీరామ్ నగర్ సీ బ్లాక్ లో నూతనంగా ఏర్పాటు చేసిన వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం ను శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరెకపూడి గాంధీ తో కలిసి ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ .ఈ సందర్భంగా కార్పొరేటర్ గ మాట్లాడుతూ.. శ్రీరామ్ నగర్ సి బ్లాక్ నూతన వెల్ఫేర్ అసోసియేషన్ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, స్థానికంగా ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ఎప్పుడూ ముందుంటానని అన్నారు. గత 10 ఏండ్ల కాలంలో ఎమ్మెల్యే సహకారంతో



డివిజన్ అభివృద్ధిలో భాగంగా శ్రీరామ్ నగర్ కాలనీ అభివృద్ధికి అనేక నిధులు వెచ్చించి అభివృద్ధి పరచామని, రానున్న రోజుల్లో కూడా ఇంకా ఏమైనా పనులు మిగిలి ఉంటే పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, సీనియర్ నాయకులు రవి కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి



రవీందర్ గౌడ్, చాంద్ పాషా, అనిల్ కుమార్ యాదవ్, బబ్లు, శ్రీరామ్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ బాలగౌడ్, టెంపుల్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రవి సాగర్, వైస్ ప్రెసిడెంట్ ఈశ్వర్ గౌడ్, జనరల్ సెక్రటరీ రాజేందర్ గుప్తా, ట్రెజరర్ జైపాల్ రెడ్డి, టెంపుల్ జనరల్ సెక్రటరీ రంజిత్ సాగర్, అడ్వైజర్స్ దుర్గయ్య, చారీ, సంజీవ్ రెడ్డి, శైలజ, భూపాల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రాజన్ బాబు, కృష్ణ సాగర్, నభి స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన లంబాడి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటి

మేకార్తి దినపత్రిక జనవరి 4 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



12-01-2026 నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం లోని కొత్తగూడెం క్లబ్ వేదికగా నూతనంగా ఎన్నికైన గిరిజన లంబాడి సర్పంచ్ లు మరియు ఉప సర్పంచ్ లకు సన్మాన మహోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని వైరా మీూా మాళోత్ రాందాస్ నాయక్ ని ఆహ్వానించిన ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్,+ూా జీూజ చైర్మన్ మరియు బృందం.ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, న్యాయవాది, సెక్రెటరి జనరల్ బానోత్ రమేష్ నాయక్ వైస్ చైర్మన్ లావుడ్య ప్రసాద్ నాయక్,ు+ుఖీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాళోత్ బిచ్చ నాయక్,ు+ుఖీ గౌరవ అధ్యక్షులు వాంకుడోత్ రమేష్ బాబు, గూగులోత్ కృష్ణ, రామ నాయక్ లు తదితరులు.

# సమానత్వ సాధనే అంతిమ విజయం..

మేకార్తి దినపత్రిక జనవరి 4 గంభీరావుపేట మండల రిపోర్టర్

## జాతీయ మానవ ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లాఅధ్యక్షులు దోసల చంద్రం




ఈరోజు గంభీరావుపేట మండల కేంద్రంలో జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సామాజిక సమానత్వం, రాజకీయ సమానత్వం, భూమి సమానత్వం, వ్యాపార సమానత్వం ఈ దేశంలో అన్ని రంగాలలో సమానత్వం కావాలి అంటే రాజకీయ సమానత్వం రావాలి, మేధావులు, డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు, ప్రొఫెసర్ లు ఉపాధ్యాయ బృందం కష్టించి పని చేసి రాజ్యాంగపరమైన హక్కులు సాధిస్తే తప్ప రాజకీయ సమానత్వం రాదు రాజకీయ సమానత్వం రాకపోతే సామాజిక సమానత్వం బహుదూరంలో ఉంటది కనుక రాజకీయసమానత్వం కోసం మనందరం శ్రమించాలని జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఒక ప్రకటనలో కోరారు..

# విద్యుత్ సమస్యలు, పోల్స్ సమస్యలు త్వరలో పరిష్కరిస్తాం

## -సెస్ చైర్మన్ చిక్కాల రామారావు

మేకార్తి దినపత్రిక, జనవరి 04 డియర్ రాజు



మండలంలోని పోత్తూరు గ్రామంలో రైతులకు ఇబ్బందులు ఉన్నటువంటి కరెంటు సమస్యలు, గ్రామ మెయిన్ రోడ్డుపైన ఉన్నటువంటి పోల్స్ సమస్యను త్వరలోనే పరిస్కారిస్తామని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు అన్నారు.

ఆదివారం మాజి జడ్పి వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మండల సేస్ డైరెక్టర్ మల్లుగారు రవీందర్ రెడ్డితో గ్రామంలో పరిశీలించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ పట్నం అశ్విని శ్రీనివాస్, ఉపసర్పంచ్ బండారి నరేష్ గౌడ్ మరియు పాలకవర్గ సభ్యులు చిక్కాల రామారావు ని మల్లుగారి రవీందర్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిద్ధం శ్రీనివాస్, వార్డు సభ్యులు, తోడేటి సతీష్, దయ్యాల పావని చంద్రమౌళి, నాయకులు పట్నం మహేందర్,సిద్ధం సాగర్,గుంటి మధు, కట్టా సాయి కిరణ్,గోదే బీరయ్య, పట్నం శ్రీనివాస్, గోదే శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు..

# సర్పంచుల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడిగా మన్నే కళ్యాణ్....

## – మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కి కృతజ్ఞతలు...



మేకార్తి దినపత్రిక జనవరి 4

నూతన సర్పంచుల ఫోరమ్ మెదక్ జిల్లా అధ్యక్షుడు గా మనోహరబాద్ మండలం కోనాయపల్లి గ్రామానికి చెందిన మన్నే కళ్యాణ్ ను ఎన్నుకున్నట్టు రాష్ట్ర సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు ఆశాదీపక్ రెడ్డి తెలిపారు.ఆదివారం నాడు మాసాయిపేట లో జిల్లా సర్పంచుల వ్యవస్థాపక అధ్యక్షుడు భూమన్నా యాదవ్ రాష్ట్ర అధ్యక్షులు ఆశాదీపక్ రెడ్డి ఆధ్వర్యంలో మన్నే కళ్యాణ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు.మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి జిల్లా ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి సహకారంతో నాకు ఇంత పెద్ద హెూదా దక్కడం అదృష్టంగా భావిస్తున్నాయి అని సర్పంచుల సమస్యల కోసం నిరనతరం కృషి చేస్తానని ఆయన అన్నారు.

# అనారోగ్య బాధితులను పరామర్శించిన : ఎమ్మెల్యే జారే

మేకార్తి దినపత్రిక జనవరి 4



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గానికి చెందిన పలువురు అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పరామర్శించారు.

ఈ సందర్భంగా రోగుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని చికిత్స అందిస్తున్న వైద్యులతో మాట్లాడి అవసరమైన వైద్య సేవలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చికిత్స విషయంలో ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు రాకుండా చూస్తానని అవసరమైన సహాయం అందిస్తానని భరోసా ఇచ్చారు.

# జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు

మేకార్తి దినపత్రిక జనవరి 4



భద్రాద్రి కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో 7/01/2026 తారీకున మాజీ మంత్రివర్యులు కేటీఆర్ పర్యటన సందర్భంగా జిల్లాలోని సమస్యల గురించి అలాగే స్థానిక సంస్థలు ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్ అభ్యర్థుల గురించి మాట్లాడడం అలాగే వారికి కొన్ని సూచనలు సలహాలు ఇవ్వడం పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం తదితర విషయాల గురించి చర్చించడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాది కొత్తగూడెం జిల్లాలో అన్ని మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి దిశగా ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి.



- నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు సన్మానం.
- ఎస్సి,ఎస్టీ కమీషన్ చైర్మన్ శ్రీ బక్కి వెంకటయ్య.

మేకార్తి దినపత్రిక జనవరి 4

సిద్ధిపేట జిల్లా లో గజ్వేల్ మండల్ లోని ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా,ఉప సర్పంచ్‌గా విజయం సాధించిన వారికి సిద్ధిపేట లో డిబిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్సి,ఎస్టి సర్పంచ్ ల సన్మాన కార్యక్రమంలో ఎస్సి,ఎస్టి కమీషన్ చైర్మన్ శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా కమీషన్ చైర్మన్ మాట్కాడుతూ ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్‌లు గ్రామ అభివృద్ధి దిశగా ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని ఆయన ఆకాంక్షంచారు. ప్రజల విశ్వాసానికి అనుగుణంగా పని చేసి ఆదర్శంగా నిలవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి,డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు తదితరులు పాల్గొన్నారు.

# లీమ్కా బుక్ అఫ్ రికార్డ్ లో చోటు దక్కిన రామకృష్ణ, రఘురాం

- కరాటేలో పోటీలో 30 నిమిషాలలో 600కిక్స్ రికార్డు నమోదు
- కృషి, పట్టుదల, కఠోర దీక్ష విజయానికి కారణం
- భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు



మేకార్తి దినపత్రిక జనవరి 4

హైదరాబాద్ ఇండోర్ స్టేడియంలో జరిగిన కరాటే పోటీలో లీమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన రామకృష్ణ, రఘురాం విద్యార్థులు. 30నిమిషాలలో 600 కిక్ ఛాలెంజ్ లో పాల్గొని లీమ్కా బుక్ అఫ్ రికార్డ్ ను బద్దలు కొట్టి బంగారు పతకము, రికార్డ్ పత్రము అందుకున్నారు. ప్రపంచ రికార్డ్ సాధించడం గర్వంగా ఉందని ఆదివారం నాడు విజేతలు అభినందించారు తండ్రి, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ కుమారులు గత కొన్ని సంవత్సరాలనుండి కరాటేలో చేస్తున్న కఠోర దీక్ష వల్లనే సాధ్యమైందన్నారు. ఇంతటి విజయం సాధించడం చాలా సంతోషంగా ఉందని విజేతల తల్లిదండ్రులు రామకోటి రామరాజు, పుష్ప దంపతులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. లీమ్కా బుక్ అఫ్ రికార్డ్ సాధించడం గజ్వేల్ కే గర్వ కారణం అన్నారు. ఆత్మరక్షణకు కరాటే లాంటి విద్యా ఎంతో అవసరం అన్నారు. ఈ విజయానికి కారణమైన కరాటే మాస్టర్ దూలం కృష్ణ కు ధన్యవాదములు తెలిపారు.

# అంబేద్కర్ ఆశయ సాధనే మనం ఇచ్చే ఘన నివాళి





- అంబేద్కర్, పూలే ఆశయాలను ముందుకు తీసుకుపోదాం..
- 200వ జ్ఞాన మాల కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్



మేకార్తి దినపత్రిక జనవరి 4

నవ భారత రాజ్య నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన చూపిన మార్గంలో నడవడమే ఆయనకు మనం ఇచ్చే గొప్ప నివాళి అని మేడ్చల్ఉమల్కాజిగిరి జిల్లా డీసీసీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఆదివారం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని దమ్మాయిగూడ డివిజన్ 4 ఆర్జికే కాలనీలో గల మాల సంక్షమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 200వ జ్ఞాన మాల కార్యక్రమంలో ఆయన పాల్గొని, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. చైతన్యం, హక్కుల పరిరక్షణే అంబేద్కర్ చూపిన ప్రధాన మార్గాలని పేర్కొన్నారు. వాటిని ఆచరణలో పెట్టినప్పుడే నిజమైన అంబేద్కర్ జయంతిని జరుపుకున్నట్టవుతుందని తెలిపారు. అనంతరం మాజీ చైర్మన్ ప్రణీత శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ అంబేద్కర్, జ్యోతిరావు పూలే ఆశయాల సాధన కోసం అందరం కలిసి ముందుకు తీసుకుపోదామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చైల్డ్ వెల్ఫేర్ సభ్యులు గోగుల సరిత,మేడ్చల్ మార్కెట్ కమిటి చైర్మన్ నర్సింహులు యాదవ్, దమ్మాయిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు రామారావు, మార్కెట్ కమిటి డైరెక్టర్ ఈగ శ్వేత రాజు, కీసర గుట్ట ట్రస్టు బోర్డు సభ్యులు ప్రసాద్ గౌడ్, మాజీ కౌన్సిలర్ లు నాను నాయక్, మంగళపురి వెంకటేష్ , భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, దమ్మాయిగూడ మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు పాండాల యాదగిరి గౌడ్, దమ్మాయిగూడ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జాతీయ మాల మహానాడు సంఘం కన్వీనర్ గుజ్జుక పరుశురాం, ఆర్జికే మాల సంఘం అధ్యక్షుడు యాట రాజు, ప్రధాన కార్యదర్శి సానాది సాయి బాబా, పెద్దలు అబ్బులు, ఆర్జికే కాలనీ డెవలప్మెంట్ అసోసియేషన్ కమిటీ ఉపాధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్, మాల సంక్షమ సంఘం మాజీ రూప-చంద్రమౌళి,కీసర అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కర్ర గణేష్ , ఆర్జికే కాలనీ డెవలప్మెంట్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడు పోతరాజు రాములు, ఆర్జికే కాలనీ డెవలప్మెంట్ అసోసియేషన్ కమిటీ జనరల్ సెక్రటరీ,ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఈగ రాజు, ఆర్జికే కాలనీ డెవలప్మెంట్ అసోసియేషన్ కమిటీ కోశాధికారి డాక్టర్ రాజు,ఆర్జికే కాలనీ డెవలప్మెంట్ అసోసియేషన్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ముద్దసాని నరేష్, మాల సంఘం సభ్యులు, ఆర్జీకే కాలనీ కుల సంఘాల అధ్యక్షులు, పెద్దలు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ:



మేకార్తి దినపత్రిక జనవరి 4

నేరేడ్మెట్ మున్నూరు కాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నేరెడ్మెట్ లోని దీన్ దయాల్ నగర్ లో గల మున్నూరు కాపు సంఘం ఆఫీసులో రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పుటం పురుషోత్తం రావు మరియు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్ గార్ల ఆధ్వర్యంలో మున్నూరు కాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిపించారు. రాష్ట్ర అధ్యక్షులు పుటం పురుషోత్తమరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నేరెడ్మెట్ మున్నూరు కాపు సంఘం చాలా మంచి కార్యక్రమాలు చేపడుతూ సంఘంలో ఉన్న సభ్యుల కుటుంబాలలో ఆడపిల్ల పెండ్లి జరిగితే 11 వేల రూపాయల ఆర్థిక సహాయం మరియు కులంలో నిరుపేద నిస్సహాయులైన వారికి అండదండలుగా ఉంటూ సంగం రాష్ట్రంలోనే ఆదర్శ సంఘంగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు సింగం మధుసూదన్ పటేల్ గౌరవ అధ్యక్షులు సింగం సత్తయ్య పటేల్ సింగం నరసింహ పటేల్ అప్పల శ్రీనివాస్ పటేల్ ప్రధాన కార్యదర్శి కోల నగేష్ పటేల్ సంఘం సభ్యులు సింగం శ్రీనివాస్ పటేల్ ముచ్చపతి బాలయ్య పటేల్ సింగం రాజు పటేల్ మాదాసు శ్రీపాల్ పటేల్ అప్పల మల్లేష్ పటేల్ కోల కృష్ణ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశంలో అత్యంత ఆశాజనకమైన డోలెరా





మేకార్తి దినపత్రిక జనవరి 4

రాయల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ డైరెక్టర్లు. సురక్షతమైన, ప్రణాళికాబద్ధమైన,అధిక- ఆర్ ఓ ఐ రియల్ ఎస్టేట్ పెట్టుబడి కోసం భారతదేశంలో అత్యంత ఆశాజనకమైన గమ్యస్థానాలలో ఒకటిగా డోలెరాను పరిచయం చేయడం ప్రదర్శించడం అనే స్పష్టమైన ఉద్దేశ్యంతో ఈ కొత్త ప్రాంతంలో మేము ఇక్కడ ఉన్నందుకు సంతోషిస్తున్నాము. దీర్ఘకాలిక నగర అభివృద్ధి విలువ ఆధారిత వృద్ధిని విశ్వసించే రియల్ ఎస్టేట్ నిపుణులు, డెవలపర్లు పెట్టుబడిదారులతో కనెక్ట్ అవ్వడమే మా దృష్టి. డోలెరాలోని యాక్టివ్ నాన్-యాక్టివ్ జోన్‌లలో జాగ్రత్తగా ఎంచుకున్న అవకాశాల ద్వారా, రాయల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ యాక్టివ్ మరియు పాసివ్ ఇన్వెస్టర్లకు పారదర్శక, సురక్షతమైన భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న పెట్టుబడి ఎంపికలను అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. మా సందర్శన బాధ్యతాయుతమైన అభివృద్ధి, సమాచార పెట్టుబడి భవిష్యత్తు కోసం స్మార్ట్ సిటీలను నిర్మించడం పట్ల మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. పెపర్ల అశోక్ (సౌత్ కోఆర్డినేటర్) ,మట్టా రమేష్ (గ్లోబల్ కోఆర్డినేటర్) , స్నేహ పాండా (బ్రాండ్ ప్రమోటర్) , గోపీ కృష్ణ (రెవెన్యూ డిపార్ట్మెంట్ - హైద్) , శ్రీ లష్మణరావు (సాఫ్ట్‌వేర్ ఉద్యోగి) శ్రీ శశాంక్ తధితరులు పాల్గొన్నారు.

# ఐక్యతతోనే భవిష్యత్ ఉ వీరశైవ లింగాయత్ సమాజం ఐక్యంగా నిలవాలి

- బసవేశ్వర అడుగుజాడల్లో నడవాలి



మేకార్తి దినపత్రిక జనవరి 4

సిద్దిపేట జిల్లా గజ్వేల్ రాజకీయం, ఆర్థికం, విద్య ఉ ఈ మూడు కూడా సమాజ అభివృద్ధికి సమానంగా అవసరమేనని స్పష్టం చేశారు. రాజకీయంగా బలంగా ఉన్నప్పుడే సమాజానికి న్యాయం, హక్కులు, గుర్తింపు లభిస్తాయని, ఆర్థికంగా ఎదిగినప్పుడే కుటుంబాలు స్థిరపడతాయని, విద్య ద్వారా మాత్రమే భవిష్యత్ తరాలకు అవకాశాలు, నాయకత్వం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ మూడు రంగాల్లో వీరశైవ లింగాయత్ సమాజం ఐక్యంగా ముందుకు సాగితేనే స్థిరమైన భవిష్యత్ సాధ్యమవుతుందని పిలుపునిచ్చారు.గజ్వేల్ పట్టణ అధ్యక్షులు కాసం వీరేశం ఆధ్వర్యంలో వీరశైవ లింగాయత్ సమాజానికి చెందిన సర్పంచ్ వార్డు సభ్యులు నాయకులకు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆకవరం మఠం శివ ప్రసాద్ , శివప్ప, భద్రప్ప, ఆకుల భద్రప్పలు మాట్లాడుతూ, వీరశైవ లింగాయత్ సమాజానికి ఐక్యతే అసలైన బలమని, ఐక్యంగా ఉన్నప్పుడే రాజకీయంగా, సామాజికంగా సమాజానికి సరైన గుర్తింపు లభిస్తుందని స్పష్టం చేశారు. ఓటు బ్యాంక్ గా కాకుండా నాయకత్వాన్ని నిర్మించే సమాజంగా వీరశైవ లింగాయత్ ఎదగాలని పిలుపునిచ్చారు. పదవిని అధికారంగా కాకుండా బాధ్యతగా భావిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న సర్పంచ్ సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, పేదల సంక్షమ కార్యక్రమాల్లో ముందుండి పనిచేస్తూ ఆదర్శ ప్రజాప్రతినిధిగా నిలుస్తున్నారని కొనియాడారు.చాలా మందికి సన్మానం ఒక గౌరవంగా మాత్రమే ఉంటుందని, కానీ వీరశైవ లింగాయత్ నాయకుడికి అది మరింత సేవ చేయాలనే ప్రేరణగా మారుతుందని తెలిపారు. ఈ సన్మానం వ్యక్తికి మాత్రమే కాకుండా సమాజం మొత్తం ముందుకు సాగాల్సిన బాధ్యతను గుర్తుచేసే కార్యక్రమమని అభిప్రాయపడ్డారు. రాబోయే రోజుల్లో గ్రామ స్థాయి నుంచి మండల, నియోజకవర్గ స్థాయిల వరకు వీరశైవ లింగాయత్ సమాజం రాజకీయాల్లో మరింత బలంగా నిలవాలంటే అంతర్గత విభేదాలను పక్కనపెట్టి ఐక్యతతో సమాజ హక్కులు, అభివృద్ధి లక్ష్యల కోసం సమిష్టిగా పోరాడాలని నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో దాతర్ పల్లి సర్పంచ్ దివ్య రాజకుమార్, శ్యామ్ ,మనోహర్, రాజకుమార్, అమరాధి ప్రభాకర్, జూకంటి ప్రభాకర్, మఠం శివం శివకుమార్ అయ్యవారు, మఠం నవీన్, వీరభద్రయ్య, ఆకుల మల్లేశం శివప్రసాద్, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించాలి : ఎమ్మెల్యే జారే



మేకార్తి దినపత్రిక జనవరి 4

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని శాసనసభ భవనంలోని ముఖ్యమంత్రి ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాష్ట్ర ప్రజలందరికీ 2026 సంవత్సరం శుభప్రదంగా, శాంతియుతంగా, సమృద్ధిగా సాగాలని ఆకాంక్షించారు.ఈ భేటీలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అశ్వారావుపేట నియోజకవర్గంలోని తాజా పరిస్థితులను ముఖ్యమంత్రికి వివరించారు. నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలు, గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా మెరుగుపరచాల్సిన వసతులపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచే దిశగా ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయానికి తాము పూర్తిస్థాయిలో సహకరిస్తామని ఆయన తెలిపారు.అశ్వారావుపేట నియోజకవర్గం వ్యవసాయ ఆధారిత ప్రాంతమని, రైతులు సాగునీటి సమస్యలు, పంటలకు సరైన గిట్టుబాటు ధరలు, వ్యవసాయ యంత్రాల అందుబాటు వంటి అంశాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే వివరించారు. ఈ నేపథ్యంలో రైతు సంక్షమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మరింత విస్తరించి, చివరి రైతు వరకు చేరేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరారు. అలాగే పంటల బీమా, రుణ మాఫీ, సకాలంలో విత్తనాలు, ఎరువుల సరఫరా వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని విజ్ఞప్తి చేశారు.గ్రామీణ మౌలిక సదుపాయాల విషయానికి వస్తే, త్రాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారం, గ్రామాలను అనుసంధానించే అంతర్గత రహదారుల అభివృద్ధి, బస్సు రవాణా సౌకర్యాల మెరుగుదల, విద్యుత్ సరఫరా స్థిరత్వం వంటి అంశాలు ప్రజలకు అత్యంత అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో సిబ్బంది నియామకాలు, వైద్య పరికరాల అందుబాటు పెంచాలని సూచించారు.విద్యారంగంలో ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధి, డిజిటల్ విద్యా సదుపాయాలు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, హాస్టళ్ల సౌకర్యాల పెంపు అవసరమని ఎమ్మెల్యే తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, స్వయం ఉపాధి పథకాలు మరింత ప్రభావవంతంగా అమలు కావాలని ఆయన ఆకాంక్షించారు.అలాగే మహిళలు, గిరిజనులు, దళితులు, వెనుకబడిన వర్గాల సంక్షమానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు అశ్వారావుపేట నియోజకవర్గంలో సమర్థవంతంగా అమలవుతున్నాయని, వాటిని మరింత విస్తృతం చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూడాలని ఎమ్మెల్యే కోరారు. ముఖ్యంగా మహిళా స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక సహకారం, చిన్న వ్యాపారాలకు రుణ సదుపాయాలు కల్పించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయవచ్చని సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజల సంక్షమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గాన్ని సమానంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తామని, ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# ఘనంగా దాసరి రామయ్య, పోచమ్మ దంపతుల విగ్రహావిష్కరణ

మేకార్తి దినపత్రిక జనవరి 4



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి శ్యామ్ మనోహర్ గారి తల్లిదండ్రులు దివంగత దాసరి రామయ్య, దాసరి పోచమ్మ గార్ల ప్రథమ వర్ధంతి (సంవత్సరికం) కార్యక్రమం సింగాటం గ్రామంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సింగాటం గ్రామంలో ఏర్పాటు చేసిన వారి విగ్రహాలను పలువురు ముఖ్య నాయకులు ఆవిష్కరించి, పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ?ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ.. సమాజం పట్ల, కుటుంబం పట్ల రామయ్య-పోచమ్మ దంపతులు చూపిన మార్గం ఆదర్శనీయమని కొనియాడారు. వారి జ్ఞాపకార్థం విగ్రహాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ప్రెసిడెంట్ స్వామిదాస్, డివిజన్ అధ్యక్షులు కె సత్యం, ప్రధాన కార్యదర్శి వై. యాదగిరి, ఉపాధ్యక్షులు టి. యాదగిరితో పాటు పలువురు సంఘం నాయకులు, కార్యకర్తలు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మూడు చింతలపల్లి మున్సిపల్ లో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు శ్రీ తోటకూర వజ్రేష్ యాదవ్

మేకార్తి దినపత్రిక జనవరి 4



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు శ్రీ తోటకూర వజ్రేష్ యాదవ్ గారి చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మూడుచింతలపల్లి మున్సిపల్ పరిధిలోని లక్ష్మాపూర్ నివాసి సింగం మల్లేష్ గారి భార్య సింగం సక్కుబాయి గారిఅనారోగ్యం దృశ్య ఖర్చులు నిమిత్తం 60,000 వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేయడం జరిగింది

## ఆల్ ఇండియా జనరల్ కౌన్సిల్ సభ్యునిగా కాముని గోపాలస్వామి ఎన్నిక

మేకార్తి దినపత్రిక జనవరి 4



ఆంధ్రప్రదేశ్లోని విశాఖపట్నంలో జరుగుతున్న సిఐటియు 18 వ అఖిలభారత మహాసభల్లో సిఐటీయూ సిద్దిపేట జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి ని అఖిలభారత జనరల్ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నుకోవడం జరిగిందని సిఐటియు సిద్దిపేట జిల్లా కమిటీ తరఫున హర్షం వ్యక్తం చేయడం జరిగింది సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న కార్మిక పోరాటాలు విస్తరణ కృషి ఫలితంగా అఖిల భారత కౌన్సిల్లో చోటు దక్కిందని అన్నారు జిల్లాలో మరింత పోరాటాలకు ఉపయోగపడుతుందని అన్నారు అఖిలభారత మహాసభల్లో లేబర్ కోడులు రద్దు చేయాలని, వి బి జి రామ్ జి పథకం రద్దు చేయాలని, అనేక తరగతుల కార్మికుల సమస్యలపై తీర్మానాలు చేయడం జరిగిందని తెలిపారు, ఫిబ్రవరి 12 న దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని మహాసభ పిలుపునిచ్చిందని అన్నారు.

## మాజీ సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్ ముట్టడి

మేకార్తి దినపత్రిక జనవరి 4



సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు అంక్ష రెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ వ్యవసాయ క్షత్రం ముందు నిరసన చేపట్టారు. అసెంబ్లీకి వెళ్ళని కేసీఆర్ నియోజకవర్గ ప్రజల సమస్యలు పరిష్కారంపై మాట్లాడాలని లేదంటే వెంటనే రాజీనామా చేయాలని గజ్వేల్ ప్రజలై ఓట్లు కాదా అంటూ డిమాండ్ చేశారు. గజ్వేల్ నియోజకవర్గానికి సంబంధించిన సమస్యలను ప్రస్తావించకుండా ఎర్రవల్లి లోని తన ఫామ్ హౌస్ కు వెళ్లిపోవడాన్ని నిరసిస్తూ ఈ ధర్నా చేపట్టినట్టు కాంగ్రెస్ నేతలు తెలిపారు.

## మేడ్చల్ నియోజకవర్గంలో ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్

మేకార్తి దినపత్రిక జనవరి 4





మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని గ్రేటర్ హైదరాబాద్ దమ్మాయిగూడ సర్కిల్, భవాని నగర్లో నిర్మితమైన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ఉమల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వజ్రేష్ యాదవ్ లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి, గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ.. రూ.5 లక్షల ఆర్థిక సహాయంతో తమకు సొంత ఇళ్లు కలగజేసిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, అలాగే మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జీ వజ్రేష్ యాదవ్ కి జీవితాంతం రుణపడి ఉంటామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షమ చర్యలకు నిదర్శనంగా నిలిచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# పెరిక కులస్థులు అన్ని రంగాలలో ముందుండాలి

- రాష్ట్ర పెరిక సంఘం అధ్యక్షులు యర్రంశెట్టి ముత్తయ్య
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కమిటీ అధ్యక్షుడుగా పూజారి వెంకటేశ్వర్లు
- జిల్లా మహిళా అధ్యక్షురాలుగా వనపర్తి అరుణ



మేకార్తి దినపత్రిక జనవరి 4

సకల సామాజిక రంగాల్లో పెరిక కులస్థులు ముందుండాలని పెరిక సంఘం రాష్ట్ర సంఘం అధ్యక్షులు యర్రంశెట్టి ముత్తయ్య, గౌరవ అధ్యక్షులు లక్కర్సు ప్రభాకర్ వర్మ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద భవానీ ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన పురగిరి క్షత్రియ పెరిక సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. పార్టీలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా, రాష్ట్రంలోని పెరిక కుల బాంధవులు ఐక్యంగా పరస్పర సహకారం అందించుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పెరిక కులస్తులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం కోసం కృషి చేస్తామని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రధాన పాత్ర పోషించే రాజకీయాల్లో పెరిక కులస్తులను రాణించడం కోసం ప్రత్యేక శిక్షణలు నిర్వహిస్తామని అన్నారు.

**జిల్లా అధ్యక్షులుగా పూజారి వెంకటేశ్వర్లు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెరిక సంఘం అధ్యక్షుడుగా పినపాక మండలం కరకగూడెం గ్రామానికి చెందిన పూజారి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా భద్రాచలానికి చెందిన యర్రంశెట్టి నరసింహారావు, జిల్లా మహిళా అధ్యక్షురాలుగా సుజాతనగర్ మండలం నాయకులగూడెంకు చెందిన వనపర్తి అరుణ తో పాటు పలువురుని నూతన జిల్లా కమిటీ నాయకులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు ఆక రాధాకృష్ణ, చింతం లక్ష్మనారాయణ, సంగాని మల్లేశ్వర్, సాయిని నరేందర్ లు మాట్లాడుతూ పెరిక సంఘం కులస్థులు విద్య, వైద్య, రాజకీయ, వ్యాపార రంగాల్లో అభివృద్ధి చెందడం కోసం తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం తోడ్పాటు అందిస్తుందని అన్నారు. పెరిక కులస్థులు ఐక్యంగా నడిచి అన్ని రంగాల్లో బలోపేతం చేయాలన్నారు. హైదరాబాదుకు చెందిన రాష్ట్ర సంఘం నాయకులు కానుగంటి శ్రీనివాస్ దంపతులు దాతృత్వంలో జిల్లాలోని 41 మందికి 5 లక్షల విలువ గల కుట్టు మిషన్లు అందజేశారు. అనంతరం జిల్లాలోని ఇటీవల గెలిచిన ఉప సర్పంచులు, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బొలిశెట్టి రంగారావు, డాక్టర్ కర్రె సురేందర్, రాష్ట్ర నాయకులు అంకతి ఉమామహేశ్వరరావు, అంకతి వెంకట రమణ, అంకత మల్లికార్జున రావు, శ్రీనివాసరావు, నట్టె మోహన్ రావు, తిప్పని సిద్ధులు, అత్తె నరేందర్, తుమ్మటి గంగాధర్, పల్నాటి నాగేశ్వరరావు, దిడ్డి మోహన్ రావు, బోలుగొడ్డు శ్రీనివాస్, తిప్పని శ్రీనివాస్, బండారు వెంకన్న, ఎగ్గడి నరసింహారావు, ఎగ్గడి సుందర్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

# మూడు చింతల పల్లి మున్సిపల్ లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

- మేడ్చల్ డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్
- మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా దోసకాయల వెంకటేశం

మేకార్తి దినపత్రిక జనవరి 4




మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీ తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో మూడుచింతల పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయి కమిటీ ప్రకటించడం జరిగింది. అధ్యక్షులుగా దోసకాయల వెంకటేశం, ఉపాధ్యక్షులుగా పుర్రెలి నరసారెడ్డి, గుర్రం బసవ రెడ్డి , నర్సింగ్ రావు గౌడ్, మర్యాల వీరేశం గుప్తా , తడిసిన వీరారెడ్డి, మహమ్మద్ జాఫర్ ప్రధానకార్యదర్శిగా , వంగ భూపాల్ రెడ్డి, బండి జగన్నాథం, కమ్మరి బాలకృష్ణ , కామెడీ శశిధర్ రెడ్డి కార్యదర్శులుగా సుంకు బుచ్చిరెడ్డి, కీసరి నర్సింహులు,తునికి వెంకటేష్ ,ముద్రం పాపిరెడ్డి స్పోర్ట్స్ పర్సన్ గా రవీందర్ , ట్రెజరర్ గా బుద్ధి సదానందం, కిసాన్ సెల్ అధ్యక్షులు వంగ దామోదర్ రెడ్డి , సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా జయల పాండు, బీసీ సెల్ అధ్యక్షులుగా గుండపల్లి శ్రీకాంత్ గౌడ్ ఎస్ సి సెల్ అధ్యక్షులుగా దాసరి నాగేశ్వర్, ఎస్టీ సెల్ అధ్యక్షులుగా కేతావత్ శ్రీకాంత్ నాయక్ , మైనారిటీ సెల్ అధ్యక్షులుగా మహమ్మద్ యూషఫ్, సేవా దళ్ అధ్యక్షులుగా భానుచందర్ రెడ్డి ని ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగా కమిటీ సభ్యులతో పాటు అగ్రికల్చర్ ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు, మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, వేణుగోపాలరావు, కొల్తూరు గ్రామ శాఖ అధ్యక్షులు నరసింహ, గోవర్ధన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, పట్టా బాల నరసింహ, కరుణాకర్, దుర్గం ప్రవీణ్ యాదవ్, గురువయ్య, నల్ల శిల్పా యాదగిరి, వంగ వెంకటరమణారెడ్డి, తూము వేణుగోపాల్, సురేష్, మధుసూదన్ రెడ్డి, జగన్ గూడ రవీందర్, జలీల్ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మూగజీవాల రక్తంతో మానవ మోసం..

- కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో మూగజీవాల రక్తంతో మానవ మోసాలు..
- నాగారం సత్యనారాయణ కాలనీలో అర్ధరాత్రి పోలీసుల జైంట్ ఆపరేషన్ లో వెలుగులోకి మానవీయతను కలచివేసిన దృశ్యాలు..



మేకార్తి దినపత్రిక జనవరి 4

మేడ్చల్ జిల్లాలోని కీసర పోలీస్ స్టేషన్ పరిధి నాగారం సత్యనారాయణ కాలనీలో శనివారం అర్ధరాత్రి పోలీసులు నిర్వహించిన జైంట్ ఆపరేషన్ లో వెలుగులోకి వచ్చిన దృశ్యాలు.. స్థానికంగా సంచలనంగా మారింది. రహస్యంగా మేకలు, గొర్రెల వంటి మూగజీవాల నుంచి రక్తాన్ని అక్రమంగా సేకరించి, బయటకు తరలిస్తున్న ముఠాను పోలీసులు గుర్తించి పట్టుకున్నారు. ఈ ఘటన వెలుగులోకి రావడంతో కాలనీ వాసులు భయాందోళనలకు గురిచేశాయి. సత్యనారాయణ కాలనీలో ఓ మటన్ షాప్‌ను కేంద్రంగా చేసుకుని, మూగజీవాల నుంచి అడ్డగోలుగా రక్తాన్ని సేకరిస్తూ, దాన్ని అక్రమంగా విక్రయిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం అందడంతో పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. అర్ధరాత్రి ఆకస్మిక దాడులు నిర్వహించి మటన్ షాప్ యజమానితో పాటు నకిలీ వెటర్నరీ డాక్టర్‌ను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి ఏకంగా 180 రక్తం ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ప్రాథమిక విచారణలో షాకింగ్ విషయాలు బయటపడ్డాయి. ఈ రక్తాన్ని ప్లేట్‌లెట్స్ లాగా తయారీ చేసి కొన్ని వ్యాధులకు ఉపయోగించడం లో అద్భుత చికిత్స అంటూ ప్రజలను నమ్మబలికి అడ్డగోలుగా గుట్టుచప్పుడు కాకుండా విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అయితే సరైన వైద్య ప్రమాణాలు, చట్టబద్ధ అనుమతులు లేకుండా ఇలా రక్తాన్ని సేకరించడం మానవాళికి తీవ్రమైన హానికరమని, నేరమని సంబంధించిన అధికారులు ధ్రువీకరించారు. ఇక జంతు హక్కుల కార్యకర్తలు ఈ ఘటనపై తీవ్రమైన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గొర్రెలు, మేకల నుంచి నిర్దయగా రక్తం తీసుకోవడం వల్ల అవి ఒక రోజు తర్వాత మృత్యువాత పడుతున్నాయనీ గుర్తించారు. ఇది కేవలం చట్టవిరుద్ధమే కాదు, అమానుషం కూడా అంటూ వారు కన్నీటితో ఆగ్రహం వ్యక్తం చేశారు. మూగజీవాల నొప్పి, వారి నిస్సహాయత ఈ అక్రమ వ్యాపారంలో పూర్తిగా విస్మరించబడిందని విమర్శిస్తున్నారు. ఈ వ్యవహారంలో మరెవరైనా ప్రమేయం ఉందా? ఈ రక్తం ఎక్కడికి తరలించేవారు? ఎవరికెవరికీ సరఫరా చేసేవారు? అనే కోణాల్లో పోలీసులు విస్తృత దర్యాప్తు చేపట్టారు. ఇలాంటి రక్త వ్యాపారంపై ఉక్కుపాదం మోపుతామని, ఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షంచబోమని హెచ్చరించారు. ఈ ఘటన నాగారం సత్యనారాయణ కాలనీలో మానవీయతపై ప్రశ్నలు లేపుతోంది. మన లాభాల కోసం మూగజీవాల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నామా? అనే ఆలోచన ప్రతి ఒక్కరినీ కలచివేస్తోంది. మూగజీవాల రక్షణకు కఠిన చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ చేస్తున్నారు.

## కాంతివనం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం



శేరిలింగంపల్లి, జనవరి 04: న్యాయం న్యూస్

శేరిలింగంపల్లి నియోజకవర్గం, కొండాపూర్ డివిజన్, కాంతివనం కాలనీలోని కాంతివనం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన ప్రెసిడెంట్ కె. నరసింహారెడ్డి,వైస్ ప్రెసిడెంట్ కె.మార్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కె.తిప్పన్న,సెక్రెటరీ మహమ్మద్ సలీం,జాయింట్ సెక్రెటరీ టీ.రాజశేఖర్, ట్రెజరర్ సిహెచ్. వెంకటరామి రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కె. అప్పిరెడ్డి ,వి.నరేందర్ రెడ్డి, వై.శ్రీకాంత్ రెడ్డి,కే. ప్రకాష్ రెడ్డి, ఆర్.రాఘవేందర్ రెడ్డి, బి.విజేందర్ రావు, ఎమ్. సూర్యప్రకాశ్ రెడ్డి,లీగల్ అడ్వైజర్ కే.రాజిరెడ్డిలతో కలిసి జనరల్ బాడీ సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులతో భవిష్యత్ ప్రణాళికలను చర్చించారు. ఈ కార్యక్రమంలో కాంతివనం కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## జుక్కల్ గ్రామ దేవత పోచమ్మ తల్లిని దర్శించుకున్న గౌరవ శాసనసభ్యులు డా పట్లోళ్ల సంజీవ రెడ్డి

**మేకార్తి దినపత్రిక జనవరి 4**



మండలం జుక్కల్ గ్రామ ఆప్తులు లింగాపురం రంజిత వినయ్ సర్పంచ్ గారి ఆహ్వానం మేరకు గ్రామ దేవత పోచమ్మ తల్లిని దర్శించుకుని గ్రామ సర్పంచ్ లింగాపురం రంజిత వినయ్ ఏర్పాటు చేసిన విందులో పాల్గొని వారికి గ్రామస్తులకు గ్రామ కాంగ్రెస్ నాయకులకు శుభాకాంక్షలు తెలిపిన లిగౌరవ శాసనసభ్యులు డా పట్లోళ్ల సంజీవ రెడ్డి . ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు సర్పంచ్ రజిత వినయ్ గారు ఎమ్మెల్యే గారికి శాలువాతో సన్మానించారు. అలాగే ఎమ్మెల్యే సర్పంచు కలిసి గ్రామ యూత్ సభ్యులకు క్రికెట్ కిట్లను అందజేసి వారు మాట్లాడుతూ జుక్కల్ గ్రామశీ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని వారిని కోరారు. అలాగే ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి వారికి సేవ చేయాలని తెలియజేశారు . వారి వెంట పండరి రెడ్డి మాజీ ఎంపిటిసి. ఈరన్న. సాయిలు. శేఖర్. సంగు పటేల్.కాంగ్రెస్ నాయకులు పెద్దలు యూత్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి పడి పూజ ఇరుముడి మహొత్సవంలో పాల్గొన్న గౌరవ శాసనసభ్యులు డా పట్లోళ్ల సంజీవ రెడ్డి



**మేకార్తి దినపత్రిక జనవరి 4**

శంకరంపేట్ మండలం గ్రామ ఆప్తులు గురు స్వామి రామచందర్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పడిపూజ ఇరుముడి పూజ లో పాల్గొని ఆశీస్సులు పొందిన గౌరవ శాసనసభ్యులు డా పట్లోళ్ల సంజీవ రెడ్డి గారు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు వారు మాట్లాడుతూ నారాయణఖేడ్ ప్రాంత ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అయ్యప్ప స్వామి వారి చల్లని ఆశీస్సులు అందరిపైనా ఉండాలని కోరినారు.

వారి వెంట మురళి పంతులు. సంతోష్ . సుభష్ గౌడ్. మధు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి గుంతలమయం.. ప్రయాణికులకు నరకం



**మేకార్తి దినపత్రిక జనవరి 4**

మిన్పూర్ నుంచి ఖీజ ముదిమాణిక్యం మధ్యలో రహదారిపై గుంతలు ఏర్పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి సింగూర్ ప్రాజెక్టు సందర్శనకు తమ స్వంత వాహనాలలో సందర్శకులు అధిక సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో రోడ్డు పై గుంతలు ఏర్పడి కంకర లేచి ప్రయాణం చేయడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారికి మరమ్మతులు చేసి గుంతలు పూడ్చి వేయాలని స్థానికులు కోరుతున్నారు.

## సిరి క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ కౌన్సిలర్ తిరుమల హరికృష్ణ గౌడ్

**మేకార్తి దినపత్రిక జనవరి 4**నాగరాజు



అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో 4వ వార్డ్ మాజీ కౌన్సిలర్ తిరుమల హరికృష్ణ గౌడ్ చేతుల మీదుగా సిరి క్యాలెండర్ ఆవిష్కరించాడు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ రొయ్యల శ్రీనివాస్ , మాజీ వైస్ చైర్మన్ తుడం రాములు ,కాంగ్రెస్ నాయకులు ఎలాగోరి సత్యం, కుమ్మరి నర్సింలు, తుడుం అశోక్ , పుర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ సంగారెడ్డి

**- ధర్మం కోసం ఎందరో త్యాగాలు చేశారు - ఎన్గూ రావినూతల**
**- స్వాభిమాన సంకేతం రామమందిర్ నిర్మాణం**

**మేకార్తి దినపత్రిక జనవరి 4**

సంగారెడ్డి పట్టణంలోని భారతీయ కిసాన్ సాంగ్భవనంలో ఈరోజు విశ్వహిందూ పరిషత్ శ్రేయోభిలాషుల ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి వచ్చినటువంటి ఎన్గూ జాతీయ అధికార ప్రతినిధి ,ప్రధాన వక్త రవి నూతన శశిధర్ జి మాట్లాడుతూ హిందూ సమాజంలో రామ జన్మభూమి కోసం అనేక పోరాటాల ఫలితంగా ఈరోజు భవ్యమైన దివ్యమైనటువంటి సుందరమైన రామ మందిరాన్ని ప్రతినిత్యం వేలాదిమంది దర్శనం చేసుకుంటున్నారు అలాగే కలియుగ దైవమైనటువంటి వెంకటేశ్వర స్వామిని కూడా వేలాదిమంది దర్శనం చేసుకుంటున్నారు కానీ గ్రామాల్లో ఉన్నటువంటి దేవాలయాల పైన ,దేవాలయం సంబంధించిన భూముల పైన గాని దాడులు జరుగుతుంటే



హిందూ సమాజం ఎందుకు ఎదిరించలేక పోతుంది అని వారు ప్రశ్నించారు సమాజంలో అనేకమైనటువంటి మతమార్పిడులు గురవుతున్నాయి అనేకమంది హిందూ అమ్మాయిలు లవ్ జిహాద్ గురవుతున్నారు .నిరంతరం జరుగుతున్నవి ,భక్తి పెరుగుతుంది కానీ హిందూ సమాజం లో సంఘటితమై శక్తిగా మారి వీటన్నిటిని తిప్పికొట్టేటువంటి ప్రయత్నం ఎందుకు జరగట్లేదు అని అన్నారు భక్తి శక్తిగా మారినట్టయితేనే సమాజం రక్షంచబడుతుంది హిందూ సమాజంలో అనేకమైనటువంటి సాధువులు సత్పురుషులు ఉన్నప్పటికీ వాళ్ళ మార్గదర్శకంలో విశ్వహిందూ పరిషత్ నడుస్తూ హిందూ సమాజాన్ని సంఘటిత పరచడం కోసం నిరంతరం కృషి చేస్తుంది కాబట్టి విశ్వహిందూ పరిషత్ సమాజం లో ఆత్మీయ సమావేశాల ద్వారా కార్యకర్తల యొక్క కలయికను పెంచి ధర్మరక్షణ కోసం వారి యొక్క సమయాన్ని మనకు ధనాన్ని ఇచ్చే విధంగా ప్రయత్నం కొనసాగుతుంది కాబట్టి సమాజంలో ఉన్నటువంటి ఎంతోమంది అనేకమైనటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నారు కాబట్టి సేవా ద్వారా పేరు ప్రతిష్టలు ఆశించడం కాదు వాళ్లకు ఉన్నటువంటి రుగ్మతలు తొలిగిపోయి సంఘటిత సమాజంగా నిర్మాణం కావాలని అలాంటి సేవా కార్యక్రమాలను విశ్వహిందూ పరిషత్ నిరంతరం కొనసాగిస్తుంది దానికి మీ వంతు సహాయ సహకారాలు అందించాలని అన్నారు ధర్మం కోసం అనేకమంది తమ జీవితాలను సమర్పించిన్నారు శివాజీ మహారాజ్ ,రాణాప్రతాప్ సింగ్ అన్నారు ధర్మాన్ని కాపాడుతూ ధర్మం మామను పడుతుంది అన్నారు జస్ట్రజూ గోరక్షణ చేస్తుంది మతమార్పిడులు జరుగకుండా చూస్తుంది ధర్మం కోసం అనేక మంది కార్యకర్తలు తమ జీవితాలను త్యాగం చేసిన్నారు ప్రాంత సహకార దర్శి రమేష్ గారు ప్రాంత ధర్మ ప్రసార్ మధురనేని సుభాష్ చందర్ విభాగ్ కార్యదర్శి మల్లేష్ ,జిల్లా అధ్యక్షులు పవన్ ,జిల్లా కార్యదర్శి జయరాం రెడ్డి గారు కోశాధికారి ప్రకాష్ గారు యాదగిరి గారు ప్రకాష్ భజరంగ్ దళ్ కార్యకర్తలు లక్ష్మణ్ ,మనోజ్ ,ఆర్విఎస్ రవి ,పి తదితరులు అందరు కూడా పాల్గొన్నారు

# తెలంగాణ జర్నలిస్టుల అక్రెడిటేషన్: వెంటనే దృష్టి అవసరం

**- రచన: డా. జితేందర్ రావు తనుగుల**
**- అధ్యక్షులు, తెలంగాణ యూత్ జర్నలిస్టు ఫెడరేషన్**
**- సీనియర్ జర్నలిస్టు సీనియర్ కరస్పాండెంట్,**

**మేకార్తి దినపత్రిక జనవరి 4**


జర్నలిస్టుల అక్రెడిటేషన్ కేవలం గుర్తింపు కార్డు కాదుబీ అది ప్రజాస్వామ్య సమాజంలో జర్నలిస్టులు పోషించే కీలక పాత్రకు అధికారిక గుర్తింపు. తెలంగాణలో ప్రస్తుతం అమలులో ఉన్న అక్రెడిటేషన్ వ్యవస్థ రాష్ట్రవ్యాప్తంగా పనిచేసే జర్నలిస్టుల కోసం తీవ్ర ఆందోళనగా మారింది. ఆలస్యాలు, పారదర్శకత లోపం, స్పష్టమైన విధాన రూపకల్పనల లేమి వృత్తిపరమైన మరియు నైతిక సవాళ్లను సృష్టిస్తున్నాయి. వందలాది జర్నలిస్టులు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలు, జిల్లా కార్యాలయాలు, డిజిటల్ ప్లాట్‌ఫామ్స్, చిన్న ప్రచురణల్లో పనిచేసే వారు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వకపోవడం, రీన్యూయల్ ఆలస్యాల వల్ల ప్రతిబంధకాలను ఎదుర్కొంటున్నారు. వృత్తిపరమైన ప్రమాణాలను అందుకున్న నిజాయితీతో పనిచేసే జర్నలిస్టులను కూడా ప్రాసెస్ లోపలే విరమించడం జరుగుతోంది.

ప్రస్తుత అక్రెడిటేషన్ వ్యవస్థలో ప్రధాన సమస్యలు అత్యధిక ఆలస్యాలు:
అక్రెడిటేషన్ రీన్యూయల్ మరియు కొత్త దరఖాస్తులు దీర్ఘకాలంగా నిలిచిపోవడం జర్నలిస్టులకి, వారి వృత్తి గుర్తింపు మరియు సమాచార ప్రాప్యతకు పెద్ద ఇబ్బందిని సృష్టిస్తోంది.

**పారదర్శకత లోపం:**
అర్హతలు, వెరిఫికేషన్ ప్రక్రియలు, తిరస్కరణ కారణాలు స్పష్టంగా ఇవ్వబడే ప్రజలకు అందుబాటులో ఉన్న మార్గదర్శకాలు లేవు, దీని వల్ల జర్నలిస్టులలో మిశ్రమ భావన మరియు నమ్మక లోపం ఏర్పడుతోంది.

**గ్రామీణ జర్నలిస్టులపై వివక్ష:**
జిల్లా, మండల, గ్రామీణ జర్నలిస్టులు గ్రామీణ సమాచారం సేకరణలో వెన్నుపంజరయసముచిత గుర్తింపు పొందకపోవడం సాధారణం. వారు స్థానిక సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చే ముఖ్య బాధ్యత వహిస్తారు.

**మారుతున్న మీడియా స్థితిని విస్మరించడం:**
డిజిటల్ మరియు వెబ్ జర్నలిస్టులు, ఆధునిక జర్నలిజం భాగమని పరిగణిస్తే, ప్రస్తుత అక్రెడిటేషన్ విధానంలో వీరిని తగిన గుర్తింపు ఇవ్వడం లేదు.



**ప్రెస్ స్వేచ్ఛపై ప్రభావం:**
జర్నలిస్టులకు అక్రెడిటేషన్ అన్యాయంగా ఇవ్వకపోవడం స్వతంత్ర వార్తారిపోర్టింగ్‌ను ఆగింపుగా మార్చి, ప్రెస్ స్వేచ్ఛను నేరుగా ప్రభావితం చేస్తుంది. ఈ సమస్య ఎందుకు ముఖ్యంగా ఉంది జర్నలిస్టులు ప్రభుత్వానికి మరియు ప్రజలకు మధ్య సంబంధాన్ని సృష్టించే వంతెన. పరిపాలనా అవరోధాల ద్వారా జర్నలిస్టులను బలహీనపరిచడం అంటే ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచడం. అక్రెడిటేషన్ సమాన, సమగ్ర, పారదర్శక ప్రక్రియగా ఉండాలి, వ్యత్యాస లేదా అన్యాయం సాధనంగా కాకుండా.

**ప్రభుత్వానికి మాకు సూచనలు**
తెలంగాణ యూత్ జర్నలిస్టు ఫెడరేషన్ నమ్మకంతో విశ్వసిస్తోంది: అక్రెడిటేషన్ వృత్తిపరమైన పని, నైతిక జర్నలిజం, సాక్ష్యపూర్వకమైన ప్రామాణికతల ఆధారంగా ఉండాలి, వ్యక్తిగత జోక్యం లేదా అస్పష్ట ప్రమాణాల ఆధారంగా కాదు.

**రాష్ట్ర ప్రభుత్వం వెంటనే:**

**స్పష్టమైన, పారదర్శక అక్రెడిటేషన్ విధానాన్ని ప్రకటించాలి**
**దరఖాస్తుల పరిశీలనకు ఖచ్చితమైన గడువులు నిర్ధారించాలి**
**జర్నలిస్టుల ప్రాతినిధ్యంతో కమిటీలను ఏర్పాటు చేయాలి**
**డిజిటల్, ఫ్రీలాన్స్, గ్రామీణ జర్నలిస్టులను గుర్తించాలి**

అక్రెడిటేషన్ వివక్ష రహితం, రాజకీయ భక్తి రహితం గా ఉండేలా చూడాలి జర్నలిస్టులు ప్రత్యేక హక్కులు కోరడం లేదుబీ వారు కోరేది వారి బాధ్యతకు తగిన గుర్తింపు మాత్రమే. అక్రెడిటేషన్ సమస్యను పరిష్కరించడం కేవలం పరిపాలనా అవసరం కాదు. ప్రజాస్వామ్య బాధ్యత. తెలంగాణ ప్రభుత్వం వెంటనే, సున్నితమైన విధంగా చర్య తీసుకుని జర్నలిస్టుల నమ్మకాన్ని పునరుద్ధరించాలి, అలాగే ప్రజాస్వామ్యపు నాల్గవ స్తంభాన్ని బలపర్చాలి.

# కాంగ్రెస్ పార్టీ నూతన సర్పంచుల ఉప-సర్పంచుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నా

**- ఎంపీ.సురేష్ కుమార్ షెట్కార్ గారు**
**- మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డా ఏ.చంద్రశేఖర్ గారు**

**మేకార్తి దినపత్రిక జనవరి 4**

న్యాలకల్/ముంగి చౌరస్తా ఫంక్షన్ హాల్ లో జరిగిన నూతన సర్పంచుల సన్మాన సభలో మాజీ మంత్రివర్యులు డా.ఎ.ఏ. చంద్రశేఖర్ గారు పాల్గొని మాట్లాడుతూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.. మరియు అన్ని విధాలుగా అన్ని సంక్షమా పథకాలను



మీ గ్రామాలలో ప్రజలకు మీరు ఇచ్చిన వాగ్దానాలను కచ్చితంగా అందరికి అందించే బాధ్యత నేను తీసుకొంటాను ఎవరు అధైర్యపడవద్దు ఎవరికీ బయపడవలసిన అవసరం లేదు ఏ చిన్న సమస్య ఎదురైన నాకు తెలిసిన వెంటనే మీ ముందు ఉంటాను అని వారు హామీ ఇవ్వడం జరిగింది...

-ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ ఛైర్మెన్ రామలింగారెడ్డి గారు,కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్ రెడ్డి గారు,మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి గారు, మాక్సూద్ అహ్మద్ గారు,నరసింహా రెడ్డి గారు,జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు కండేం.నర్సింలు గారు, మాజీ జడ్పీటీసీ భాస్కర్ రెడ్డి గారు,ఏ.యం.సి వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి గారు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్షద్ గారు, సామెల్ గారు, కేతకి సంగమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ పాటిల్ గారు, ్రాూజూ ఛైర్మెన్ సిద్దిలింగయ్య స్వామి గారు,మాజీ ఎంపీటీసీ అశోక్ గారు,రాష్ట్ర మాజీ సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు రాంమోహన్ రెడ్డి గారు, కాంగ్రెస్ నాయకులు హెగ్గెల్లి రాములు గారు,శుక్లవర్ధన్ రెడ్డి గారు,జేజే జావీద్ గారు,ఖాజా గారు,మొయిజ్ గారు,మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్ గారు,తదితరులు పాల్గొన్నారు..

# సింగూర్ ప్రాజెక్టు లో మత్స్యకారులకు ప్రోత్సాహకారంగా చేప పిల్లలు వదులుట

**- తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశాల మేరకు**



**మేకార్తి దినపత్రిక జనవరి 4**

రేపు అనగా 05-01-2026 సోమవారం రోజున ఉదయం 10:30 గంటలకు సంగారెడ్డి జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో సింగూర్ ప్రాజెక్టులో చేపల వదులుట ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. సర్పంచులు, ఉప సర్పంచ్లు, వాడు మెంబర్లు, మాజీ ఎంపీటీసీలు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, వివిధ కుల సంఘ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, సిడిఆర్ అభిమానులు, చీూఖ× నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి మీ మల్లన్న గారి దుర్గారెడ్డి పుల్కల్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com